ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీల్ సంబంధిత కోర్ట్ అధికార పరిధి

**సివిల్ అప్పీల్ సంఖ్య-2560/2019**

ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
మరియు మరొకరు –అప్పీలుదారు

మరియు

ఎమ్.శివాని మరియు మరొకరు – ప్రతివాదులు

తీర్పు

ఉదయ్ ఉమేశ్ లలిత్ , న్యాయమూర్తి

1. తేదీ.08.03.2018 నాడు తెలంగాణ మరియు ఆంధ్ర రాష్ట్రముల ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్, వారు రిట్ అప్పీలు నెం.94/2018 ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వుల సవ్యతను సవాలు చేస్తూ ఈ ప్రస్తుత అప్పీలు వేయబడినది.

2. ఉన్నత న్యాయస్థానములో ప్రతివాదులు వేసిన రిట్ పిటిషన్ నెం. 382/2018 ద్వారా ఈ వాజ్యం వేయుట జరిగినది. వారు విన్నవించినది ఏమనగా 2010 సంవత్సరము నుండి , ఔట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా అప్పీలు దారులు – కార్పొరేషన్లో పని చేస్తున్నారని, మరియు వారు ఐ.టి.ఐలో ఉత్తీర్ణులని, కార్పొరేషన్ లోనే నేషనల్ అప్రెంటిస్ షిప్ సెర్టిఫికేట్ పూర్తి చేశారని , అప్పీలుదారుడు ప్రకటన నెంబరు 38/2017 ద్వారా , వివిధ (ట్రెడ్స్ లో) వృత్తి నైపుణ్యాలను ట్రెడ్స్ మెన్ – బి (డబ్ల్యు.జి-III) ఉద్యోగాల భర్తీ నిమిత్తం ప్రకటించారని , 30-11-2017 నాటికి వయో పరిమితి

25 సంవత్సరములుగా సూచించారని , అప్పీలుదారులు — కార్పొరేషన్ లో అనుభవము- ఒప్పందముతో కూడిన , ఐ.టి.ఐ అర్హత , ఎన్.ఎ.సి లేక ఐ.టి.ఐ అర్హత కలిగి పనిచేసిన వారికి , ప్రస్తుతము పనిచేస్తున్న వారికి వయస్సు 40 సంవత్సరములు వరకు సడలింపు ఉన్నదని తెలిపిరి. ప్రతివాదులు, వారు ఔట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా పనిచేశారు కనుక వారికి కూడా అటువంటి వయో పరిమితి సలింపు ప్రయోజనం వర్తింప చేయాలని విన్న వించుకున్నారు.

3. అప్పీలుదారు కార్పోరేషన్ వారి ప్రమాణ — జవాబు పత్రంలో ఉద్యోగాలు నలభై ఎంపిక చేయుటకు ఇచ్చిన ప్రకటన వలన మూడువేల అరువది నాలుగు దరఖాస్తులు అందినవి , మరియు ప్రతివాదుల అభ్యర్ధనను పరిగణించ లేమని , అది ఒక జలపాత ఉధృతి వంటిది , ఎందుచేతననగా చాలామంది అటువంటి పరిస్థితిలోనే ఉన్నటువంటి ఔట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా పనిచేస్తున్న అభ్యర్ధులు కూడా అట్టి సడలింపు కొరవచ్చును.

4. సవాలు చేయబడిన ఈ ప్రకటన 19-12-2017 నాడు జారీ చేయబడింది , మరియు ఈ ఆన్-లైన్ లో అప్లికేషన్లు నింపవల్సిన ఆఖరు తేదీ 05-01-2018 రిజర్వేషన్ లేని అభ్యర్థులకు , నిర్దేశించిన వయో పరిమితి 28 సంవత్సరములుగా ప్రకటనలో ఉన్నది. కానీ పైన చెప్పినట్లు 40 సంవత్సరములు వరకు సడలించవచ్చును. పైన చెప్పిన రిట్ పిటిషన్ ను ప్రతివాదులు 02-01-2018 తేదీని దాఖలు చేసినారు. తేదీ . 04-01-2018 నాడు హైకోర్టు ఏకసభ్య న్యాయమూర్తి , ఈ క్రింద తెలిపిన గుర్తించిన అంశములతో, కొట్టివేయుట జరిగినది :-

ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా 2010 సంవత్సరము నుండి మొదటి ప్రతివాది- కార్పొరేషన్ లో పనిచేస్తున్నట్లుగా వాదులకు సంబంధించిన కేసు వారు ఐ.టి.ఐ లో ఉత్తీర్ణులై , ఇ.సి.ఐ.ఎల్.(ఎలక్ట్రానిక్ మెకానికల్ ట్రేడ్) లోనే నేషనల్ అప్రాంటీస్ సర్టిఫికేట్ పూర్తి చేసి ఉన్నారు. ఇది ఇలా ఉండగా , రెండవ-ప్రతివాది ప్రకటన నెం.38/2017 ద్వారా , వివిధ ట్రెడ్స్ కు సంబంధించి ట్రెడ్స్ మెన్ —బి (డబ్ల్యు.జి-III) ఉద్యోగాల భర్తీ కొరకు ప్రకటించుట జరిగినది. తేదీ. 05-01-2018 దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా పంపించుటకు ఆఖరు తేదీ 30-11-2017 నాటికి పూర్తి వయో పరిమితి 28 సం.లుగా నిర్దేశించుట జరిగినది. అనుభవము-ఒప్పందంతో కూడిక ఐ.టి.ఐ అర్హత ,ఎన్.ఏ.సి లేక

ఐ.టి.ఐ అర్హత కలిగి సీనియర్ ఆర్టిసన్ / జూనియర్ ఆర్టిసన్ గా పనిచేసిన , చేస్తున్న వారికి పూర్తి వయోపరిమితి నలుబది సంవత్సరముల వరకు అనుమతి గలదు. వారికి కూడా వయోపరిమితి సడలింపు, ఉప లబ్ది ఇవ్వాలని కోరుచున్నారు. ఎందుకనగా వారు కూడా ఔట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా పని చేసియున్నారని, వాదులు రిట్ పిటిషన్ వేయుట జరిగినది.

ప్రకటన చాలా కలామ్ క్రింద జారీ చేయుట జరిగినది మరియు తేదీ.20-12-2017 నుండి డాఖాస్తులు తీసుకోవాల్సి ఉన్నది. వాదులకు సంబంధించిన నష్టాన్ని నివారించవల్సి వచ్చినప్పటికి , దరఖాస్తు స్వీకరణ పద్దతి ఆన్ లైన్ ఆధారితమైనందున పిటిషనర్లు వయో పరిమితి పెంపు కోరుతూ , ఈ కోర్టును ఆఖరి సమయంలో ఆశ్రయించుట వలన ఎటువంటి ఊరట ఇవ్వటం లేదు. ఇంతవరకు అభివృద్ధి చేయబడిన సాఫ్ట్ వేర్ దరఖాస్తులను ఆన్ లైన్ లో స్వీకరించుట లేదను విషయము స్పష్టముగా తెలిసినది. ఎందుకనగా , అట్టి దరఖాస్తు దారులు ఇ.సి.ఐ.ఎల్ పని చేసిన , లేక పని చేస్తున్నవారు ఒప్పంద కాల పరిమిత పై కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేయుట వలన వారికి ఎలాంటి కోడ్ సంఖ్య ఇవ్వబడ లేదు. కాబట్టి వారికి ఎటువంటి ఊరట లభించ లేదు.

పైన పేర్కొన్న అంశముల ననుసరించి , స్వీకరణ దశలోనే రిట్ పిటిషను ను కొట్టివేయబడినది. కోర్టు ఖర్చుల గురించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.తద్వారా , ఈ రిట్ లో మిస్ లేనియస్ పిటిషన్లు ఏమైనా వేచి ఉంటే అవి కూడా కొట్టి వేయబడినవి.

5. భాదితులైన ప్రతివాదులు , ఏక సభ్య న్యాయమూర్తి తీర్పును సవాలు చేస్తూ రిట్ అప్పీలు నెం.94/2018 వేయుట జరిగింది. రిట్ అప్పీలులోని అప్పీలుదారులు వారి తరపున కౌంటర్ లో ఈ క్రింది విధముగా సమర్పించినారు:-

"ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో రెండు తరగతుల వంటి కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు. మొదటి తరగతి ఉద్యోగులు ఇ.సి.ఐ.ఎల్. లో ప్రత్యక్షముగా నియమితులు , కొంతకాలం పని చేస్తారు. వారికి ఉద్యోగి కోడ్ ఇస్తారు మరియు ఇ.సి.ఐ.ఎల్. వారు సర్వీసు సెర్టిఫికేట్ ఇస్తారు. కాంట్రాక్ట్ కలామ్ వరకు అటువంటి ఉద్యోగికి యజమాని – ఉద్యోగి సంబంధం ఉంటుంది , రెండవ తరగతికి చెందిన ఉద్యోగులు మెన్ పవర్ సప్లయింగ్ ఏజన్సీల ద్వారా తీసుకొన్న , వారు స్వల్ప కాలానికి ఇ.సి.ఐ.ఎల్. చేపట్టిన ప్రాజెక్టులలో పని చేయుదురు. అటువంటి వారు మెన్ పవర్

సప్లయింగ్ ఏజన్సీ యొక్క ఉద్యోగులు కాబట్టి , అట్టి ఉద్యోగులకు , ఉద్యోగి కోడ్ ఇవ్వబడదు. సర్వీస్ సర్టిఫికేట్ కూడా జారీ కాదు. తాత్కాలిక అవసరం కోసం , మెన్ పవర్ సప్లయింగ్ ఏజన్సీ ద్వారా కార్పొరేషన్ వందల కొలది అటువంటి ఉద్యోగులను వినియోగించుట జరుగుతుంది. వారితో కార్పొరేషన్ కు యజమాని – ఉద్యోగి సంబంధం ఉండదు. వారు వారి యజమాని అనగా మెన్ పవర్ ఏజన్సీ, విధించిన నియమ నిబంధనలు లోబడి పని చేస్తారు. వారిని కార్పొరేషన్ జారీ చేసిన ప్రకటన ప్రకారము తీసుకొన్నారు. మొదటి వర్గం చెందిన ఉద్యోగుల వయోపరిమితి సడలింపుకు అర్హులు , రెండవ వర్గానికి చెందిన ఉద్యోగులు అటువంటి వయోపరిమితి సడలింపుకు కాజాలరు. ప్రస్తుత అప్పీలుదారులు రెండవ వర్గానికి చెందుట వలన , ఈ కేసులో వారు వయోపరిమితి సడలింపు కోరుటకు అర్హులు కాజాలరు. మెన్ పవర్ సప్లయ్ ఏజన్సీ ద్వారా వచ్చిన అప్పీలుదారులకు వయోపరిమితి సడలింపు ఇచ్చినట్లైతే, కొన్ని వందల మండి దరఖాస్తు దారులు ఉంటారు. వారు కూడా అటువంటి సడలింపు కొరవచ్చు. ఆ సందర్భంలో, నియమకాలు చేపట్టుట చాలా కష్టం “

6. తేదీ.08-03-2018 నాటి తీర్పు మరియు ఉత్తర్వులలో హైకోర్టు ధర్మాసనం ,అప్పీలును అనుమతిస్తూ విధంగా క్రింది విధముగా సూచనలు జారీ చేసినారు :-

“ పై చెప్పిన విషయం దృష్ట్యా , ప్రశ్నాంసమైన ఈ నియమకాలు కొరకు మరియు నలభై సంవత్సరముల వరకు వయోపరిమితి పెంపు కొరకు , పిటిషనర్లు కూడా అర్హులే అని మా యొక్క ఆలోచనతో కూడిన అభిప్రాయము. ఈ కారణము చేత తేదీ. 04-01-2018 నాటి రిట్ పిటిషన్ నెం.382/2018 ఉత్తర్వులను మేము రద్దు చేస్తున్నాము. అదే క్రమంలో రిట్ అప్పీలులో అనుకూలముగా తీర్పు ఇవ్వబడినది. అందుచేత , ప్రతివాదులు , తేదీ.11-03-2018 నాడు జరుగు ఎంపిక క్రమములో పిటిషనర్లు పాల్గొనుటకు అనుమతించవలెను. పిటిషనర్లు రేపు సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆదేశించడం జరిగినది.

7. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ప్రస్తుత రిట్ అప్పీలులో ఉన్నది. నోటీసులు జారీ చేస్తూ , రిట్ అప్పీలులో ఉన్న తీర్పు మరియు ఉత్తర్వులను అమలు నిర్వహణ ప్రక్రియను నిలుపుదల చేయుట జరిగినది. ప్రతివాదులకు నోటీసులు సర్వీసు చేసినప్పటికీ , ఎవ్వరు వారి తరపున వకీలుని నియమించి కేసును వాదించక పోవుటచే వకీలును నియమించుకొను వీలును కల్పిస్తూ కేసును పలుమార్లు వాయిదా వేసిన విషయము ఈ క్రింది విధముగా విదితము :-

అ) తేది. 30-11-2018 ఆఫీసు రిపోర్ట్ ప్రకారము ప్రతివాదులకు నోటీసులు అందినవి. అది రికార్డు చేయుట జరిగినది , ఆఖరి అవకాశముగా తేదీ.07-12-2018 నాడు లిస్టులో వేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

ఆ) తేది. 07-12-2018 రోజున, ఎవరు హాజరును నమోదు కాబట్టి చేయలేదు, తాజాగా నోటీసులు ఆదేశించుట జరిగినది. అది కాకుండా దస్తీ సర్వీసుకు అనుమతి ఇవ్వబడినది.

ఇ) తేది. 18-02-2019 రోజున, కేసు విచారణ సమయములో , కేసులో తేది. 16-02-2019 ఆఫీసు రిపోర్ట్ ప్రకారం ప్రతివాదుల పై నోటీసులు సర్వీసు చేయబడినవి. అయినప్పటికి , వారి తరపున ఎవరు వాదించుటకు రాలేదు. అందువలన ఈ విధమైన ఆదేశాలిచ్చిరి :-

"చిట్ట చివరి అవకాశముగా , మేము తేది. 05-03-2019 నాటికి కేసు వాయిదా వేశాము. ప్రతివాదులు కనుక అప్పియరెన్స్ వేయించుటకు సుముఖముగా లేనట్లైతే , తదుపరి విచారణ తేదికి , ఏక పక్ష నిర్ణయం ద్వారా పరిష్కరించెదము. "

పదే పదే అవకాశం ఇచ్చినప్పటికి ప్రతివాదులు కోర్టులో హాజరు కావాలని కోరుకొనుట లేనందున, మేము నిర్ణయము చేసెదము.

8. ఈ కేసులో రెండు విశేషాలు కనబడుతున్నాయి. మొదటిది ప్రతివాదులు కొలువు యొక్క స్వభావము, రికార్డు చెప్పేది ఏమంటే , వారు ఏజన్సీ ద్వారా చేరిన వారు . ప్రకటనలోని నిబంధనల ప్రకారం, ప్రతివాదులకు వయో పరిమితి పొందుటకు అర్హులు కాజాలరు. రెండవది, ప్రకటన తేదీ. 19-12-2017 నాడు జారీ చేయబడినది దరఖాస్తులు సమర్పించుటకు తేదీ. 05-01-2018 ఆఖరు రోజు , రిట్ పిటిషన్ నెం.382/2018 దాఖలు చేయుట ద్వారా సవాలు చేసినది. తేదీ.02-01-2018. అందుచేత హై కోర్టు ఏక సభ్య న్యాయమూర్తి , సవాలుకు తిరస్కరించుట న్యాయపూరితమైనదే. డివిజన్ బెంచ్ ముందుకు ఈ విషయం వచ్చే సమయానికే , కాలా తీతమైనది. డివిజన్ బెంచ్ , ప్రతివాదుల వయోపరిమితి సడలింపు ఒక హక్కుగా కొరవచ్చునా అను విన్నపములు పరిగణించనేలేదు. అట్టి విషయాన్ని పరిగణించకుండా, పైన చెప్పినట్లుగా డివిజన్ బెంచ్ , ఆదేశాలతో కొనసాగినారు.

9. రికార్డు పరిశీలించిన మీదట, డివిజన్ బెంచ్ చేసిన మదింపు పూర్తిగా అపసవ్యము , అందుచేత మేము ఈ అప్పీలులో అనుకూలముగా తీర్పు ఇస్తూ , అప్పీలుకు వచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులను

రద్దు చేస్తూ , తేదీ 04-01-2018 నాటి , హైకోర్టు ఏక సభ్య న్యాయమూర్తి రిట్ పిటిషన్ నెం.382/2018 లోని తీర్పును పునరుద్ధరణ చేయుచున్నాము.

10. కోర్టు ఖర్చుల గురించి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వబడలేదు.

న్యాయమూర్తి
(ఉదయ్ ఉమేశ్ లలిత)

న్యాయమూర్తి
(ఇందు మల్హోత్రా)

న్యూఢిల్లీ
మార్చి,08,2019

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.